





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 09 ఫిబ్రవరి 2026

పేజీలు 8

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలూ.. రారండంటూ దేవస్థాన అధికారులు,ఆలయ అర్చకులు ఆహ్వానం పలికారు. బ్రహ్మోత్సవాలకు సారథ్యం వహించాల్సిందిగా బ్రహ్మ దేవుడిని, స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవంలో కన్యాదానం చేసేందుకు మహావిష్ణువును రావాలని ఆహ్వానించారు. పరమశివుడి వాహనమైన నందిని చిత్రీకరించిన ధ్వజపటాన్ని ఆవిష్కరించారు.శ్రీశైలంలో మల్లన్న మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఆగమ శాస్త్రానుసారంగా ఉత్సవ ప్రారంభ పూజలు జరిపారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు,కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, అర్చకులు, వేదపండితులు, అధికారులు సంప్రదాయ బద్ధంగా ఆలయ ప్రాంగణంలోని స్వామి వార్ల యాగశాల ప్రవేశం చేశారు. వేద పండితులు చతుర్వేదపారాయణలు చేశారు.లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని అర్చకులు పఠించారు.

మిగతా 2లో



# శ్రీశైలం..శివోహం..

- సకల దేవతలూ..రారండి!
- శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- యాగశాలలో ప్రత్యేక పూజలు
- ఘనంగా ధ్వజారోహణం
- నేడు భృంగి వాహన సేవ

# భక్తిపారవశ్యం









### అహోబిలంలో ఘనంగా

## స్వాతి వేడుకలు



అహోబిలంలో పూజలందుకుంటున్న స్వామి అమ్మవార్లు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన వేడుకలు అహోబిలం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. నల్లమల అరణ్యంలో వెలసిన నవనరసింహులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 2లో

### శ్రీశైలం వెళ్లే భక్తులు సురక్షితంగా

## గమ్యం చేరుకోవాలి

- నేటి నుండి దోర్నాల మీదుగా భారీ వాహనాలకు అనుమతి లేదు..
- డీఎస్పీ రామాంజినాయక్,ఎం.వి.ఐ ఎ.ఎస్.ఎస్.రెడ్డి,సీఐ మహేశ్వరరెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని నడక మార్గం, రోడ్డు మార్గం లో వాహనాల ద్వారా వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తు సురక్షితంగా శ్రీశైల క్షేత్రాని కి చేరుకోవాలని ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్, ఎంవిఐ ఎఎస్ ఎన్ రెడ్డి, సిఐ మహేశ్వర రెడ్డిలు సూచించారు.

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి రామాంజి నాయక్

## ప్రభుత్వ భూమి కబ్జా

- అక్రమంగా గృహ నిర్మాణాలు
- దొరికిన కాటికి దోచుకున్న కబ్జాదారులు
- ఆక్రమణకు గురైన భూమి నాలుగు ఎకరాలు
- నోటీసులు జారీ చేసిన రెవెన్యూ ,పోలీస్ సిబ్బంది
- ఆర్హులుంటే ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూములకు మండలంలో రక్షణ లేకపోతుంది. భూ కబ్జాదారులు తమ ఇష్టం వచ్చిన మేర ఆక్రమించుకున్నారు. అధికారులు హెచ్చరించిన పట్టించుకోకుండా అక్రమదారులు, మంత్రాలయం మండల పరిధి లోని మాధవరంతాండాలో సర్వే నెం.558లో

మిగతా 2లో



అక్రమణకు గురైన భూమిలో నిర్మించిన కట్టడాలు

సూర్య

సోమవారం| 09 ఫిబ్రవరి 2026

# శ్రీశైలం..శివోహం..భక్తిపారవశ్యం

(మొదటి పేజీ తరువాయి)



తరువాత పుణ్యాహవచనం,చండీశ్వరపూజ జరిపించారు.అనంతరం కంకణాలకు శాస్త్రోక్తంగా పూజాది కాలు జరిపి చైర్మన్, కార్యనిర్వహణాధికారి కంకణాన్ని ధరించారు. అనంతరం బ్రహ్మోత్సవ క్రతువులకు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. 7గంటలకు ధ్వజారోహణ, భేరిపూజ కార్యక్రమాలు నిర్వహించి సకల దేవతలకు ఆహ్వాన సూచికగా ధ్వజాపటాన్ని ఆవిష్కరించారు.

**నేడు భృంగివాహనసేవ :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి భృంగివాహన సేవలో భక్తులకు దర్శనమిస్తారు. గ్రామోత్సవం నిర్వహిస్తారు.

**శ్రీశైలం..శివోహం..భక్తిపారవశ్యం :** శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి శివదీక్షా జ్యోతిర్ముడిసమర్పణ కార్యక్రమం శనివారం




ప్రారంభమైంది.ఉదయంమనో హరగుండం వద్ద స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను రథవీధిలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకునివెళ్లి శివదీక్షా శిబిరాలలో ఆశీనులనుచేయించారు.అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు షోడశోపచారాలతో పూజాదికాలు నిర్వహించారు.శివదీక్షా జ్యోతిర్ముడి సమర్పణ కార్యక్రమం పూర్తయ్యేంత వరకు కూడా శిబిరాలలోని దేవతా మూర్తులకు త్రికాలాలలో శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపారు. అనంతరం దీక్షా శిభిరాలలోని హోమగుండానికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపి హోమాగ్నిని ప్రజ్వలిం పజేశారు. తరువాత శివదీక్షాధారులు నమశ్శివాయ పంచాక్షరీ నామస్మరణతో శివదీక్షా జ్యోతి ర్ముడి సమర్పణ కార్యక్రమం ప్రారంభించారు.జ్యోతిర్ముడి సమర్పణాంతరం ఆవునెయ్యి, నారికేళం,మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా భక్తులు సమర్పించడం జరుగుతుంది.భక్తుల సౌకర్యార్థం ఈ నెల 22వ తేది వరకు దీక్షా



విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**జ్యోతిర్ముడి కలిగిన భక్తులకు స్పర్శదర్శనం :** శివదీక్షను స్వీకరించి,జ్యోతిర్ముడి కలిగిన భక్తులకు ప్రత్యేక దర్శనం క్యూలైన్ ఏర్పాటు చేశారు.ఈ క్యూలైన్ ద్వారా నిర్ణీత వేళలలో మల్లన్న స్పర్శదర్శనం కల్పిస్తున్నారు.ఈ నెల 12వ తేది వరకు ఐదు రోజులు మాత్రమే మల్లన్న స్పర్శ దర్శనం కలిస్తారు. శివదీక్ష భక్తులకు సేవలందించేం దుకు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు.

# అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు తెల్లవారుజామున నుండే నవనారసింహులను దర్శించుకునేందుకు కాలినడకన తరలివెళ్లారు. జ్వాలా,అహోబిల, మాలోల క్రోడా, కారంజ భార్గవ, యోగానంద, చిత్రపట, పావన నరసింహస్వాములను దర్శించుకున్నారు. కాలినడకన స్వామి దర్శించుకునే భక్తుల కోసం పావన వరాహ అహోబిల యోగానంద తదితర క్షేత్రాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దిగువ అహోబిల ఆలయ మండపంలో ఉత్సవ మూర్తులైన శ్రీ మాలోల నరసింహస్వామి, సుదర్శన మూర్తి లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరం స్వామి వాళ్ళ ఎదుట సుదర్శన హోమం వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులందరికీ కాటుకను, హోమరక్షలను అందజేశారు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలం వెళ్లే భక్తులు సురక్షితంగా గమ్యం చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా కర్నూలు నుంచి విజయవాడవైపు దోర్నాల మీదుగా వెళ్లేందుకు భారీ వాహనాలను అనుమతించడం లేదని, వాహన దారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు.భారీ వాహనాలు గిద్దలూరు మీదుగా వెళ్ళాలని సూచించామన్నారు. నడక మార్గంలో వేళ్లే భక్తులు రోడ్డుకు ఒకవైపు మాత్రమే వెళ్ళాలని, జేబుల దొంగల పట్ల అప్రమత్తంగా ఉంటూ వెంట వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. గూడ్స్ వాహనాలలో మనుషుల ప్రయాణం నిషేధమని, ఇతర వాహనాల్లో కూడా పరిమితికి మించి ప్రయాణికులు వెళ్ళరాదన్నారు. వాహన దారులు కూడా నిర్దేశించిన వేగంతో వెళ్తు రోడ్డు భద్రతా సూత్రాలు పాటించాలని లేదంట చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.నడకన వెళ్లే భక్తులకు చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటూ తప్పిపోకుండా చూసుకోవాలన్నారు. అటవీ మార్గంలో ప్రయాణించే భక్తులు అడవికి, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టరాదని, అడవిలోకి ప్లాస్టిక్ వస్తువులు అనుమతించబడవన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తు సురక్షితంగా శ్రీశైల క్షేత్రాన్ని చేరుకొని స్వామి వార్లను దర్శించుకోవాలని కోరారు.

# సామూహిక వివాహాలపై వాల్‌పోస్టర్ విడుదల

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో సామూహిక వివాహాలను చేపడుతున్నట్లు అర్లబండ గ్రామస్తులు తెలిపారు. ఈ సామూహిక వివాహలను మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకు పాదయాత్రలు చేపడుతున్న భక్తులకు అన్నదానం చేపట్టడం జరుగుతూనే ఉంది. ఈ కార్యక్రమం చేపట్టి 12సంవత్సరాలు కావడంతో ఈసందర్భంగా సామూహిక వివాహలను చేపడుతున్నామన్నారు. అలాగే అర్లబండ పీఠాధిపతి మఠ్రిస్వాములు, కృష్ణవదూత, వెంగవదూత, మాంతేష్‌స్వాములు, మఠ్రిస్వాములు వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ వివాహాల్లో పాల్గొనే వారు వరుడికి 21సంవత్సరాలు, వధువుకి 18సంవత్సరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మరిన్ని వివరాల కొరకు 6281373944, 8978606326, 6304509230 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.



వాల్‌పోస్టర్లను విడుదల చేసిన అర్లబండ గ్రామస్తులు

# ప్రభుత్వ భూమి కబ్జా..

(మొదటి పేజీ తరువాయి)





4.60 నాలుగు ఎకరాల 60శెంట్ల ప్రభుత్వ బంజారు భూమి ఉంది. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ లేఔట్ వేశారు. అప్పట్లో అర్హులైన 18మందికి పట్టాలు ఇచ్చారు.60శెంట్ల భూమికి అర్హులైన వారికి ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ మిగతా నాలుగు ఎకరాలు సుమారు 22మంది భూమిని అక్రమార్కులు ఆక్రమించుకున్నారు. అందులో గృహా నిర్మాణం కోసం బేస్ మ్టం కట్టారు. గడ్డివాములు వేసి కొంతమంది నాపరాతి బండలు పాతారు. ఈ విషయం తెలుసుకొన్న తహశీల్దార్ రమాదేవి వివరణ కోసం ఆర్.ఐ జనార్ధన్ రావు, విఆర్ఓరంగస్వామి సంఘటితనానికి వె ళ్ళి విచారించారు. అక్రమణ గురైన భూమి వాస్తవమని తెలుసుకొని కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ భూ అక్రమణదారులు అవేవి పట్టించుకోకుండా అలానే తమ ఇష్టం వచ్చినట్లు ఆక్రమించుకుంటున్నారు. అధికారులు మాత్రం ఎవరైనా అర్హులుంటే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అక్రమంగా ఆక్రమించుకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్థులు మాత్రం అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాలలో నాలుగు రోజులు లడ్డూ ప్రసాద వితరణ

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో నాలుగు రోజులపాటు భక్తులందరికీ కూడా ఉచితంగా లడ్డు ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారియం. శ్రీనిసవాసరావు సంయుక్తంగా తెలపారు.ఈ నెల 13వ తేదీ నుంచి 16వరకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం ప్రతీ భక్తుడికి కూడా ఉచితంగా 50 గ్రాముల లడ్డు అందజేయబడుతుందన్నారు. శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే ప్రతీ భక్తుడికి లడ్డు ప్రసాదం అందాలనే భావనతో ఈ ఉచిత ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.అమ్మవారి ఆలయ వెనుకభాగంలో ఈ లడ్డుప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాగా ఈ నెల 3వ తేదీన మంత్రుల బృందం మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్రదేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,హోం శాఖ మంత్రి వి.అనిత,రోడ్లు భవనాల, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో నిర్ణయించిన మేరకు గత సంవత్సరం వలనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు.ఒక్కొక్క భక్తుడికి 50 గ్రాముల బరువుగల లడ్డ ప్రసాదం ఇవ్వడం జరుగుతుందన్నారు.

**శీఘ్ర, అతిశీఘ్రదర్శన టికెట్టుదారులకు ఉచిత లడ్డు ప్రసాదం తాత్కాలికంగా నిలుపుదల :** ప్రస్తుతం రూ. 500/-ల రుసుముతో స్పర్శదర్శనం భక్తులకు రెండు లడ్డు ప్రసాదాలు,రూ.150/-లతోకూడిన శీఘ్రదర్శనం భక్తులకు ఒకలడ్డు ప్రసాదం ఉచితంగా అందజేయడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు.అయితే ఈ బ్రహ్మోత్సవాలలో ఎప్పటి వలనే శీఘ్రదర్శనం టికెట్టు రూ. 200/-లు,అతిశీఘ్రదర్శనం రూ. 500/-లుగాను మార్పు చేయడం జరిగిందన్నారు. భక్తులరద్దీ కారణంగా 30 కౌంటర్లలో లడ్డు విక్రయకేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులరద్దీ కారణంగా మొత్తం 30 లడ్డు విక్రయకేంద్రాలలో నిర్వహించవలసి వున్నందున శీఘ్ర, అతిశీఘ్ర దర్శన భక్తుల ఉచిత లడ్డు ప్రసాద వితరణ బ్రహ్మోత్సవాలలో తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లుగా పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం శీఘ్ర, అతిశీఘ్రదర్శనం టికెట్లకు యథావిధిగా ఉచిత లడ్డు ప్రసాదాలు అందజేయబడుతాయని తెలిపారు.



# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

:- ఎస్పీ విక్రాంత్ పాటిల్


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీషీటర్లకు, నేర చరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# బడ్జెట్‌లో బకాయిలకు కేటాయింపులు చూపాలి

-ఎమ్మెల్యే బుడ్డాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం విన్నపం



**వెలుగోడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకురావాల్సిన సుమారు రూ. 35వేల కోట్ల బకాయిలను ఈ నెల 14న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టంగా చూపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని జిల్లా సంఘ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అసెంబ్లీలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై గళ మెత్తాలని ఎమ్మెల్యే బుడ్డాను కోరారు .ఉద్యోగుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వారి గళాన్ని వినిపిస్తానని, సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు మస్తానయ్య, శ్రీనివాసు, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి బయలు దేరిన శివస్వాములు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మహ శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా పెద్దకడుబూరు మండలపరిధిలోని గంగులపాడు. రంగాపురం. పెద్దకడబూరు. కంభళదిన్నే. కంభళద హల్. బసలదొడ్డి.మేకడోనా. కల్లుకుంట. తారపురం. గవిగట్టు. నౌలకల్. ముచ్చిగేరి .చిన్నతుంభళం బాపురం. రాగిమాన్ దొడ్డి. దోడ్డిమేకల. హెచ్ మురువణీ. హనుమాపురం తదతర గ్రామాలలో ఉన్న శివ స్వాములు భక్తులు ఆదివారం ఉదయంనుంచి అయా గ్రామాలలో వెలసిన వివిధ దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ భక్తులను చిన్నారులు. మహిళలు కళసాలతో ను మేళాతాళలతోను డప్పులు డ్రమ్ముసులతో శివస్వా ములు ఓంనామశివాయ్యాఅంటూ అయాగ్రామాల పురవీధులగుండా ఊరేగిస్తూ గ్రామ శివారున స్వాములవారిని వదలి అక్కడ నుండి వందలాది మంది శ్రీ శైలానికి పాదయాత్ర చేస్తూ బయలు దేరివెళ్ళి పోయారు. అలాగే శివస్వాములను సాగనెంపెందుకు పెద్ద సంఖ్య లో ఆయాగ్రామాల పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల రైతు సోదరులకు ముఖ్య విజ్ఞప్తి

-కందులు కొనుగోలు అధికారి షేక్షావలి

**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మద్దతు ధరలో కందుల కొనుగోలు కార్యక్రమం మార్క్‌ఫెడ్/డీసీఎంఎస్ ద్వారా సోమవారం నుండి వెల్దుర్తిలో యథావిధిగా ప్రారంభిస్తున్నామని, వెల్దుర్తి కందుల కొనుగోలు అధికారి షేక్షావలి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ కందుల పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకొనగలరని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుటకు శుభ్రపరిచిన కందులను తీసుకురావలసిందిగా కోరడమైనదన్నారు. కావున వెల్దుర్తి మండలంలోని రైతు సోదరులందరు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఇతర వివరాల కొరకు 9381004545 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా జీవించాలి-ఎస్సై వేణుగోపాలరాజు



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో నేరా ప్రవృత్తి కలిగిన వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,సమాజంలో సత్ప్రవర్తన కలిగి జీవించాలని ఎస్సై వేణుగోపాలరాజు సూచించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లలో నేరా నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం మండలంలో నేరా ప్రవృత్తి కలగిన వ్యక్తులు, రౌడీ షీటర్లు,చెడు నడత కలగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సమాజంలో నేరా ప్రవృతికి స్వస్తి పలికీ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి శాంతిభద్రతలకు విగాతం కలిగిస్తే ఆట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేణుగోపాలరాజు పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వెల్దుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 1988 -89 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనము సమావేశం బి.ఆర్.యస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి వంద మంది పూర్వ విద్యార్థులుహాజరయ్యారు. ఆనాడుచదువుకున్నవారిలో చాలామంది వివిధ డిపార్ట్మెంట్లలో ఉద్యోగాలలో సెటిలైన వారు, మరియు వ్యాపార వ్యవసాయ రంగాల్లో పనిచేస్తూన్న వారు, నేటికీ అందరికీ దాదాపు50 సంవత్సరాల వయసు దాటిన సందర్భంలో, ఒకరినొకరు కలుసుకొని ఆనాటి తమ విద్యార్థి దశ ఆత్మీయ అనుభూతులను నెమరు వేసుకున్నారు. తమ తోటి మిత్రులు అరవై మంది దాకా చనిపోయిన వారు ఉన్నారు. సమ్మేళనం ముందుగా చనిపోయిన వారికి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో అప్పట్నుండి ఇప్పటిదాకా వారి వారి జీవితశీలోని అనుభూతులు, మరియు విద్యార్థి దశలో ఉన్నప్పుడు జరిగిన సంఘటనలు వారి హావభావాలతో ప్రదర్శించుకొని మిక్కిలి ఆనందం పొందారు. మరియు రైతులు, ఉపాధ్యాయులు, పోలీసులు మరియు వివిధ రంగాల్లో ఎంతో కష్టపడి జీవితంలో ఎదిగిన మిత్రులందరిని ఘనంగా సన్మానించడంజరిగింది, ఆనాటి గురువులు చెప్పిన విద్యా బుద్ధులని కూడా నెమరు వేసుకోవడం జరిగింది. రుచికరమైన పిండివంటలతో, భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలోభారతి, మద్దమ్మ,మహబూబ్బీ, లక్ష్మీదేవి, మురళి గౌడ్, జయన్న ఆచారి,హరిసింహనాయుడు,పామయ్య యాదవ్,శేక్షవలి, హరనాథ్, బ్రహ్మనందరెడ్డి రామానాయుడు, జనార్ధన్, రామకృష్ణ, మల్లిఖార్జున రెడ్డి,తిమ్మరాజు, శివప్రసాద్, పరమేష్, ఖలీల్ , ప్రసాద్, కోదండపాణి, మాభూ, లాడెన్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చాగలమర్రిలో గురువులతో పూర్వ విద్యార్థులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల (1986 - 1987)పదవ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ప్రస్తుత హెచ్ఎం జీవయ్య అధ్యక్షతన ఆదివారం ఉత్సాహంగా,ఉల్లాసంగా సాగింది. దాదాపు 40 ఏళ్ల తరువాత ఒకే వేదికపై చేరిన సుమారు 90 మంది చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు పలకరించుకుంటూ సంతోషంగా గడిపారు. హెచ్ఎం జీవయ్యతో పాటు అప్పటి గురువులైన శివారెడ్డి, సన్న వెంకటరెడ్డి,మధుసూదనశర్మ,కృష్ణయ్య ,నరసింహుడులను సన్మానించారు. అలాగే దివంగతులైన ఉపాధ్యాయులు,తమ సహచర విద్యార్థులకు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తమ ఆత్మీయ సమ్మేళనానికి గుర్తుగా ఉపాధ్యాయులచే మెమొంటోలను అందజేసారు. కార్యక్రమంలో మధు,కరిముల్లా, అక్షింతల శ్రీనివాసులు,సుంకు జగదీష్, మస్తాన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మాలిభాష,రామకృష్ణ, రామచంద్రుడు, శిలువయ్య,ఓబులేసు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకులు కానరాని క్షేత్రం యాగంటి

**-ప్రకృతి అందాల ఆధ్యాత్మిక క్షేత్రం యాగంటి**
**-నానాటికి పెరుగుతున్న నంది**
**-ఏకశిలలో ఉమామహేశ్వరులు**

**బనగానపల్లె మేజర్ న్యూస్:** బనగానపల్లె పట్టణానికి అతి సమీపంలో వెలిసిన ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి క్షేత్రం ఎర్రమల్ల కొండల్లో వెలిసిన ఈ క్షేత్రం ప్రకృతి సౌందర్యం, అందచెందాలతో భక్తులను ఎంతో ఉల్లాసాన్ని అందిస్తుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు జిల్లాలో ప్రాముఖ్యత సంతరించుకున్న శైవ క్షేత్రంగా బాసిల్లుతుంది. ఎత్తైన పర్వత సానువులు మధ్య చుట్టూ పచ్చని చెట్లు, ఆహ్లాదకర మైన వాతావరణం , సేలయేటి గలగలమధ్య ముక్కంటి పరమేశ్వరుడు విగ్రహ రూపం వెలిసి శైవ క్షేత్రంగా ఈ యాగంటి నిత్యం వందలాది మంది భక్తులు క్షేత్రాన్ని దర్శించుకుంటారు. ఆధునికత పొందుతున్న క్షేత్రాలమాదిరి కాకుండా ఎంతో ప్రశాంతత ఆహ్లాదకరమైన వాతావరణానికి మారుపేరుగా నిలిచింది యాగంటి క్షేత్రం శ్రీ ఉమామహేశ్వ రులు లింగం ఆకృతి లో కాకుండా విగ్రహ రూపం లో ఉండటం ఇక్కడ యొక్క ప్రత్యేకత చరిత్రకందని కాలంలో ఎవరో యోగికి దైవ సాక్షాత్కారం అయినప్పుడు నేను గంటిని అని పలుకగా అంటే నేను చూచితిని అనగా కాలక్రమేనా యేగంటి మారి ఇప్పుడు యాగంటిగా స్థిరప డి ఉంది అని పురాణాలు చెబుతున్నారు. నిర్మల జలధార ఎక్కడ ప్రవహిస్తూ నిరంత రం ఇక్కడ ఉన్న రెండు కోనేరులు నిండుగా ఉండును. యాగంటి నందు వెంకటేశ్వర, ఈశ్వర, కుమారస్వామి గవిలో ఉండటం ముఖ్య విశేషం వెంకటేశ్వర స్వామి గవిలో భూమార్గం ఉందని పెద్దలు చెబుతారు. యాత్రికులు ఈ భూమార్గం ద్వార ప్రయాణించాలని చూసినా చీకటిగా ఉండటం వల్ల వెల్లలేక వెనక్కి తిరిగి వస్తుం టారు. యాగం టి ప్రాముఖ్యత గురించి తెలుసుకొనేందుకు ఇక్కడ ఉన్న శాసనాల ప్రకారం విజయ నగర రాజులు నిర్మించినట్లు తెలుస్తుంది.

**స్థల ప్రాశస్యం:** ఎర్రమల్ల పర్వత శ్రేణుల కొందరు బోయలు కుందేళ్లను వేటాడుతుండగా ఒక్కపొదలో దూరిన కుందేలు అదృశ్యమైందని పొదలు తొలగించి చూడగా అక్కడ ఉమామహేశ్వరుని ప్రతిమ కనిపించడంతో అక్కడే బోయలు ఆలయ నిర్మాణం చేసినట్లు స్థల పురాణాల్లో ఉంది. ఈ ప్రాంతంలో అగశ్య మహాముని యాగం టిస్వామిని సేవించినట్లు పురాణాలలో ఉంది. కాలజ్ఞాన తత్తవేత్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు కూడా ఈ క్షేత్రం ఉమామహే శ్వరులను సేవిస్తూ శంకర గృహాల లో కాల జ్ఞానాన్ని లిఖించినట్లు ఆధార లు ఉన్నారు. యాగం టి పుష్కరినిలోకి నంది నోటి నుండి నీరు ఎల్ల వేళల ప్రవహించడం ఇక్కడి విషే సం ఈ పుష్కరిని లో స్నానం ఆచరిస్తే పాపాలు హరించి పుణ్యం కలుగుతుందిని నమ్మకం, యాగంలో క్షేత్రంలో ప్రతి ఏటా శివరాత్రి, కార్తీకమాస ఉత్సవా లకు కర్నూలు జిల్లానుండే గాక ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. స్వామికి ఎదురుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న బసవన్న పెరుగుతున్నట్లు చెబుతారు. ఆలయ నిర్మాణం శిల్పికళా నైపుణ్యం పలు ఆశ్చర్యా లకు గురి చేస్తూ కోనేటి స్నానం భక్తులను ఆనందసాగరంలో ముంచెత్తుతాయి. యాగంటి పుణ్యక్షేత్రం సమీపంలోని కొండ గుహలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. ఇంత టి పరమ పవిత్రమైన క్షేత్రం నందు సుమారు 350అడుగుల ఎత్తులో గల ఆకాశదీపాన్ని వెలిగించడం భక్తి పూర్వక సహజ కృత్యం యాగం టి శిఖర జ్వాల పరమ పవిత్రం మాటల్లో చెప్పని అనుభూతి ఉమామహే శ్వర స్వామి సన్నిధిలో అర్చకులుగా ఉన్న చెన్నయ్య ఎత్తైన శిఖరంపై ఉన్న ఆకాశదీపాన్ని వెలిగించి సాహకృత్యం అర్చకులదే శివరాత్రి, కార్తీక మాసాలలో తమ కోరికలను తీర్చుకునేందు కు జ్యోతి రూపం లో దీపాలను వెలిగించడం పరిపాటి దీపం జ్యోతి పరబ్రహ్మ అనడం ఆనవాయితీగా జరిగిందని ఆకాశదీప విశిష్టతను అర్చకులు తెలిపారు. అదే విధంగా పూర్వం అగశ్యము ని యాగంటి క్షేత్రం నందు తపస్సు చేసు కుంటు ఉండగా రాకాసుడు అనే రాక్షేసుడు వచ్చి (కాకి) కావుకావు అని అరవడం వలన అగశ్య మహాముని తపస్సు కు భంగం వాటిల్లడం తో కోపోద్రుకుడైన కాకాసురిడికి శాపం వశిగను ఆనాటి శాపం చేతనే నేటి వరకు యాగంటి క్షేత్ర పరిసర ప్రాంతాలలో కాకి (శనీశ్వరుడికి ప్రవేశం లేదని) అర్చకు లు తెలిపారు. ఆకాశదీపాన్ని వెలిగిస్తే సకల శనిదోషాలు తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. యాగంటి క్షేత్రం తరలివచ్చే భక్తుల కోసం శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం, ఆర్యవైశ్య అన్న సత్రం, రెడ్ల సత్రం, బ్రాహ్మణ సత్రాలలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు.



సూర్య
సోమవారం | 09 ఫిబ్రవరి 2026

# అవగాహనతో మూర్ఛలకు అడ్డుకట్ట వేద్దాం

**:– కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డా. చల్లెపల్లె బాబూరావు**


డా. చల్లెపల్లె బాబూరావు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** చూడటానికి ఎంతో ఆరోగ్యకరంగా ఉంటూ ఉన్నట్లుండి కిందపడి స్పృహ కోల్పోయి కాళ్లు, చేతులు కొట్టుకోవడం చూస్తాం దీనినే ఫిట్స్ అంటామని, మూర్ఛ జబ్బు గురించి అవగాహన కల్పించి మూర్ఛలకు అడ్డుకట్ట వేద్దామని కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లెపల్లె బాబూరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మూర్ఛ జబ్బు గురించి అవగాహన కల్పించడం కోసం ఇంటర్‌నేషనల్ సొసైటీ ప్రతి ఏడాది ఫిబ్రవరి 10న ఇంటర్‌నేషనల్ ఎపిలెప్సి డే జరుపుకుంటారన్నారు. అపోహలను చెరిపి అవగాహనను నిర్మిద్దామన్నారు. మెదడులో ఒక చిన్న ప్రాంతం నుండి అసాధారణ విద్యుత్ వల్ల ఇవి మొదలవుతాయన్నారు. ఫిట్స్ జబ్బును 70శాతం మందిలో సరైన మందులను సరైన మోతాదులో వాటడం వల్ల నియంత్రణలోకి తీసుకురావచ్చున్నారు. మూర్ఛ వచ్చినప్పుడు ఎవరైనా పడిపోతే వారికి గాయాలు కాకుండా చూడాలన్నారు. అటువంటి వారిని వెంటనే దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి తీసుకెళ్లాలన్నారు.

# వైభవంగా నందికోల సేవతో వీరశైవులు

**– శ్రీవీరభద్రస్వామి ఆలయ 23వ వార్షికోత్సవం**



ప్రత్యేక అలంకరణలో శ్రీ వీరభద్రస్వామి, స్వామి అమ్మవార్ల నందికోల సేవతో గ్రామోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని బైర్మల్‌వీధిలో వెలసిన శ్రీభద్రకాళీ సహిత వీరభద్రస్వామి ఆలయ 23వ వార్షికోత్సవాన్ని ఆలయ అర్చకులు సాంబయ్యస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి అమ్మవార్లకు నమక చమక, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వీరశైవుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో ఆశీనులను చేసి గ్రామోత్సవంతో నందికోల ఉత్సవం కొనసాగింది. ఆలయం వద్ద నుంచి ఆంజనేయ స్వామి ఆలయం మీదుగా మెయిన్ బ జార్, గాంధీచౌక్, కల్పనా సెంటర్, బైర్మల్ వీధి మీదుగా ఆలయం వద్దకు చేరుకున్న అనంతరం ఉద్వాసన పలికారు. ఎంతో ఉత్సాహంతో వీరశైవులు స్వామివారి ఖడ్గాలు పఠిస్తూ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నాగరాజు, మల్లికార్జున, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మ రక్షానిధి అభియాన్‌ను విజయవంతం చేద్దాం

**:– విహెచ్‌పి రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్**


మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు మాళిగ భాను ప్రకాష్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'ధర్మ రక్షానిధి అభియాన్' పేరుతో నేడు ఆదివారం నుంచి మార్చి 20వ తేదీ వరకు హిందూ సమాజం నుండి ధనాన్ని సంగ్రహించే కార్యక్రమాన్ని చేపట్టాలని విహెచ్‌పి రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. నగరంలో స్థానిక విహెచ్‌పి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏ సంస్థ కార్యకలాపాలు నిరంతరాయంగా నడవాలన్నా ఆ సంస్థకు ఆర్థికమైన బలం అవసరమన్నారు. కావున విహెచ్‌పి ప్రతి ఏడాది తన కార్యకలాపాలను నిర్వహించడం కోసం దేశవ్యాప్తంగా ధర్మ రక్షానిధి అభియాన్ పేరుతో అశేష హిందూ సమాజం నుండి నిధిని సంగ్రహించే కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. అలా సేకరించిన ధనాన్ని సంస్థ యొక్క కార్యకలాపాలు నిర్వహించడం కోసం వెచ్చిస్తుందన్నారు. సేకరించిన ధనానికి రశీదు ఇస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శిగా కరణం సుధాకర్‌తో పాటు సుబ్బయ్య, రామ్ ప్రసాద్, నారాయణ రెడ్డి, గోవిందు, ఆంజనేయులు తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**12మంది మైనర్లకు కౌన్సిలింగ్ రూ.60,000 జరిమాన**


మైనర్ డ్రైవింగ్‌పై కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలో చట్టవిరుద్ధంగా టూ వీలర్ వాహనాలు నడుపుతున్న 12మంది మైనర్లను గుర్తించి ఒక్కొక్కరికిరూ.5000 చొప్పున మొత్తం రూ. 60000 జరిమానా విధించారు. మైనర్ల తల్లిదండ్రులు, సంరక్షకులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, తల్లిదండ్రుల బాధ్యత మరియు పర్యవేక్షణ అవసరంపై పోలీసులు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మైనర్లకు ట్రాఫిక్ నియమాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించి పోలీసు శాఖు సహకరించాలని కోరారు.

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ ప్రారంభం





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరాల లోపు బాల బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షు లు డాక్టర్ రవి కృష్ణ, సత్యసాయి జిల్లా క్రీడా అధికారి కిషోర్ చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రిడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు.విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. క్రీడల ద్వారా గెలు పు,ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. గెలిచినవారు మళ్లీ గెలవాలని, ఓటమి చెందిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో గెలుపు సాధించడానికి కృషి చేయాలని కోరారు.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు.నంద్యాల జిల్లాచెస్ సంఘంకార్యదర్శి రామసుబ్బారెడ్డి, సత్యసాయి జిల్లా క్రీడా అధికారి కిషోర్, సత్య సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మణికంఠ రెడ్డి, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, కోశాధికారిశ్రీనిష్,క్రీడాకారులుశిక్షకులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామికి ముఖ్యమంత్రి చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి

**-రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**


మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పవిత్రమైన తిరుమల లడ్డు లో కల్తీ జరిగిందన్న అవాస్తవాలు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల వెంకటేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పాలని రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరల కల్తీ నెయ్యి జపం చేస్తున్నాడని విమర్శించారు. వాస్తవంగా ఎలా కల్తీ చేస్తారో ఆయనకు తెలుసునని తన సొంత సంస్థ హెరిటేజ్‌లో కల్తీ పాల గురించి పత్రికల్లో కథనాలు వచ్చాయని భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిన మరల కొత్త డ్రామా మొదలు పెట్టాడన్నారు. బాత్రూంలో వాడే కెమికల్ వాడారని మరో వాదన మొదలు పెట్టారని తిరుమల పవిత్రతను దెబ్బ తీసే విధంగా మాట్లాడుతున్నాడని అన్నారు. రాయలసీమ కరువు పీడిత ప్రాంతంగా ఉండేదని ప్రస్తుతం చంద్రబాబు పీడిత ప్రాంతంగా మారిందన్నారు. మా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేక హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుమల పవిత్రతపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు మీరు చెప్పే బూటకపు మాటలన్నీ తెలిసిపోయాయని ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ముందుగా తిరుమల వెంకటేశ్వర స్వామికి చంద్రబాబు క్షమాపణచెప్పాలనిడిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఓడ కొట్టడం ఖాయమని, వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మణప్పురం గోల్డ్ ఫైనాన్స్‌లో మాయాజాలం

**:– అప్పుకు ట్యాక్స్ కట్టాల్సిందేనా..?**
**:– స్టాంప్ డ్యుటీ, క్లోజింగ్ చార్జీలు సొంత నిబంధనలే**

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల జీవన మనుగడలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ బ్రతుకు బండిని లాగుతుంటారు. సినిమా హీరో ఒకరు గోల్డ్‌ను కొనమని, మరొకరు తాకట్టులో పెట్టుకోమని చిత్ర విచిత్రమైన అడ్వర్‌టైజ్‌మెంట్‌లను అడ్డం పెట్టుకుని ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలు ఆర్‌బిఐ నిబంధనలు తుంగలో తొక్కి, సొంత నిబంధనలతో పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను అప్పుల ఊబిలోకి లాగేస్తున్న కార్పొరేట్ ఫైనాన్స్ కంపెనీలు కోకొల్లలు లేకపోలేదు. అందుకు కర్నూలు నగరంలోని మణప్పురం గోల్డ్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలే ఉదాహరణ అని చెప్పుకోవచ్చు. పేద ప్రజల ఇబ్బందులను ఆసరా చేసుకుని గోల్డ్ తాకట్టులో పెట్టుకుని అప్పు ఇచ్చే నగదుకు స్టాంప్ డ్యుటీ పేరుతో ప్రజల నుండి నగదును దోచేస్తున్నారు. స్టాంప్ డ్యుటీ పేరుతో దోచేస్తున్న నగదుకు లెక్క పత్రం ఇవ్వరు..సిబ్బందిని ప్రశ్నించినా సరైన సమాధానం ఇవ్వరు..గోల్డ్‌ను తాకట్టులో పెట్టిన తేదీ నుండి విడిపించుకోవడానికి లేదా వడ్డీ కట్టడానికి లేదా రెన్యూవల్‌కు బ్రాంచిని ఆశ్రయించినప్పుడు సిబ్బంది ఎన్ని రోజులైంది..ఎంత వడ్డీ అయ్యింది..అనే పూర్తి వివరాలను ఒక పేపరు రూపకంగా ఇవ్వలేని స్థితిలో మణప్పురం గోల్డ్ లోన్ ఫైనాన్స్ కంపెనీ ఉంది. కాదూ కూడదు పేపర్ కావాలంటే వడ్డీ చెల్లిస్తేనే పేపరు ఇస్తామంటూ వారు చెప్పిన అమౌంట్‌ను ఫైనల్ చేసుకుని ఎటువంటి ఆధారాలు లేకుండా కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. వడ్డీ చెల్లించిన అనంతరం తాకట్టు పెట్టిన తేదీ నుండి ఎన్నిరోజులైందనే పూర్తి వివరాలు కూడా ఆ పేపర్‌లో పొందుపరచరు. చెల్లించిన వడ్డీ మాత్రమే చూపిస్తుంది. పేద ప్రజలు వారి కుటుంబంలోని జీవన విధానానికి, పిల్లల విద్యకు, ఆరోగ్య పరిస్థితులకు ఎన్నో సమస్యలతో సతమతమవుతూ డబ్బు అవసరమైన సమయాల్లో గోల్డ్‌ను తాకట్టు పెడుతుంటారు. అయితే ఇలాంటి పరిస్థితులను ఆసరాగా తీసుకుని స్టాంప్‌డ్యుటీ, క్లోజింగ్ చార్జీలు, వడ్డీ, చక్రవడ్డీ, బార్ వడ్డీ, కాంపౌండ్ ఇంట్రెస్ట్ అంటూ ఈ ప్రైవేట్ కంపెనీలు వారి వారి సొంత నిబంధనలను ప్రజల నెత్తిపై రుద్దడం సర్వసాధారణమైంది. పేద ప్రజల రక్తమాంసాలను దోపిడీ చేస్తున్న ఇటువంటి ప్రైవేటు కంపెనీలపై ప్రభుత్వం అధికారుల పర్యవేక్షణ ఉండదా, ఒకవేళ ఉంటే ఏం చేస్తున్నారని బాధితులు, ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# శివుని చెంతకు కాలినడకన శివస్వాములు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో ఆదివారం శివస్వాములు కాలినడకన పాదయాత్ర ప్రారభించారు.శరీరం, మనస్సు మరియు ఆత్మశుద్ధి కోసం శివదీక్ష పునుకొంటారు. 40రోజుల దీక్ష మండలం,20రోజుల దీక్ష అర్ధ మండలమని పునుకొంటారు. దీక్ష కాలంలో సూర్యోదయం కంటే ముందు ఛన్నీటి స్నానం ఆచరిస్తూ కాషాయ,గోధుమరంగు వస్త్రాలు దరిస్తూ,భస్మధారణ,108రుద్రాక్ష మాల,స్పటికమాల ధారణ దరిస్తూ,నుదుట విభూతి, కుంకుమ భస్మతీపురాలను ధరించి,శాకాహారం మితహారంగా భుజస్తూ ప్రతి రోజు ఓం నమఃశివాయ అనే పంచాంక్షారీ మంత్రాన్ని జాపిస్తూ, బ్రహ్మచారం పాటిస్తూ దీక్ష కాలాన్ని పూర్తి చేసిన శివస్వాములు దీక్ష ముగింపు(విరమణ) కోసం జోతిర్ముడితో శివాలయాన్ని దర్శించి భక్తితో దీక్ష విరమణ చేయుటకు మండలంలో శివస్వాములు ఆదివారం తెల్లవారుజామున అశేషా శివ భక్తుల నడుమ, కుటుంబ సంభ్యుల నడుమ మేళాతాలాలతో ఆయా గ్రామాలనుండి శివ స్వాములను సాగానంపారు.



## శ్రీ పార్వతి దేవి చెలిమేలో మహాశివరాత్రి ఏర్పాట్లు



**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని శ్రీ పార్వతి దేవి చెలిమేలో మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవస్థానం ముందు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ పార్వతి దేవి చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ భక్తుల రామ్మోహన్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గుడి ప్రాంగణంలో బండ సపట పార్కింగ్కు వద్ద మట్టి తోలించడం జరిగిందని తెలిపారు. అలాగే మీరాపురం నుంచి చెలిమే మధ్యలో మహాశివరాత్రి జాగరణ సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలవకుండా దారమ్మట జెసిపిలో శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా చెలిమే దేవస్థానం నందు నీటి సమస్య ఉందని, అందుకు కాను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్యాంకర్లు ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. అలాగే జాగరణ రాత్రుల్లో చెలిమే దేవస్థానం నుంచి యాగంటి దేవ స్థానం వరకు కరెంటు స్తంభాలకు లైట్లు వేయడం జరిగిందన్నారు. అలాగే జాగరణ ఉద యం పూజ అభిషేక కార్యక్రమాలు అలాగే జాగరణ రాత్రి లింగం లింగోద్వం కాలంలో బస్వాభిషేకం, కాశి జలాభిషేకం, పాలాభిషేకం, ఆకు పూజ కార్యక్ర మం జరుగునని తెలి పారు. మరుసటి రోజు ఉదయం భక్తాదులకు టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం సదుపాయా లు కల్పించడం జరిగిందని రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## ఈ నెల 9న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నంద్యాల,మేజర్ న్యూస్ :** ఈ నెల 9న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చు న్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు

కర్నూలు కేఎంసీ, మేజర్‌న్యూస్ : నగరపాలకలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సిఎం చంద్రబాబు ఆద్వర్యంలో మంత్రులు, సెక్రటరీలు, శాఖాధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కావున నగర ప్రజలు గమనించాలని సూచించారు.

# ముగిసిన రేణుకా యల్లమ్మ జాతర

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో జరిగిన శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం ప్రశాంతంగా ముగిసింది. ఈ జాతర రెండురోజులుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుం డా పోలీసులు ప్రత్యేకదృష్టి పెట్టడంతో ప్రశాంతంగానే ముగిసింది. అయితే జాతర రెండవరోజు కూడా భక్తులతో యువతీ యువకులతో కళకళలాడుతూ జాతర జోష్ మాత్రం తగ్గలేదు. ఆదివారం ఉదయం నుండి గాజులు, మిఠాయి అంగళ్ళు, బొమ్మల అంగళ్ళు, రంగుల రాట్నాలలో యువతీయువకులు ఉత్సాహంగా, ఉల్లాసంగా సంబరాలు జరుపుకున్నారు.



**తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగింత:** కుటుంబ సభ్యులతో అమ్మవారి దర్శనానికి వచ్చిన తమ పిల్లలు తప్పిపోవడం జరిగింది. తప్పిపోయిన పిల్లలను శ్రీరేణుక యల్లమ్మదేవాలయంలో ప్రత్యేక స్థావరంను పోలీసులు ఏర్పాటుచేయడం జరిగింది. తప్పిపోయిన పిల్లల తల్లిదండ్రులు, తప్పిపోయిన పిల్లలు అక్కడివెళ్ళి ఫిర్యాదుచేసిన వెంటనే పోలీసు లు ప్రత్యేకదృష్టిపెట్టి పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేరుస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి కొత్తదొడ్డి గ్రామానికి చెందిన పద్మ, జయరాజు కొడుకైన అభిరాం 6సంవత్సరాల పిల్లవాడు తప్పిపోవడం జరిగింది. అలాగే కోసిగి గ్రామానికి చెందిన నరేష్ అనే ఆయన కూతురు అమృత తప్పిపోయినట్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి సిఐ మంజునాథ్, యస్ఐ రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు పిల్లలను తమ తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. అలాగే ఆదివారం జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీసు బందోబస్తును రమేష్‌రెడ్డి చేపట్టి దొంగతనాలపైన, పిల్లలపట్ల జాత్రలు పాటించాలని సూచించడం జరిగింది. జాతరలో అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టిపెట్టి వారిపై సరైన దండన విధిస్తూ జాతరను ప్రశాంతంగా నిర్వహించారు. అలాగే జాతర సందర్భంగా వాహనదారులకు ప్రత్యేక పార్కింగ్, దేవాలయం దగ్గర ప్రత్యేక పోలీసు పికెటింగ్, అలాగే దొంగతనాలపై అవాగహన వంటివాటి పనులు పోలీసులు చేయడంపై భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. పోలీసుల పనితీరుపై సంతోషం వ్యక్తంచేశారు.



జాతరలో జనం సందడి....




తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న యస్ఐ

# ఘంటసాల పాటలకు ఏనాడు ఆదరణ తగ్గదు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఘంటసాల పాడిన సినిమా పాటలు భగవద్గీతకు ఏనాటికి ఆదరణ తగ్గదని శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాకాల కొండయ్య తెలిపారు. ఆదివారం రాత్రి టీజీవి కళాక్షేత్రంలో ఘంటసాల వర్ధంతి సభ ఘంటసాల సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంట సాల చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ కొండయ్య మాట్లాడుతూ ఘంటసాల పాడిన పాటలు ఈనాటికి జనాధారణ పొందుతున్నా యన్నారు. టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారిగా ఉన్న కొండయ్య ఘంటసాలపై ఉన్న అభిమానంతో ఆయన జయంతి, వర్ధంతి ఉత్సవాలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి గాయకులను ఆహ్వానించి సంగీత విభావరి జరుగుతున్నట్లు తెలిపారు. ఘంటసాల పాటల వల్ల ఆనాటి సినిమాలు ఎన్నో శతదినోత్సవం జరుపుకోవడం విశేషమన్నారు. అనంతరం నెల్లూరు రామచంద్రారావు, కావలి, ఎస్‌పి శ్రీదేవి, విజయవాడ జెసి, డిప్యూటీ కలెక్టర్ కొండయ్య అనేక సినిమా పాటలను పాడి వినిపించారు. కార్యక్రమంలో కార్యదర్శి యాగంటి ఈశ్వర్, వివి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాయకులను సన్మానించిన పత్తి ఓబులయ్య తదితరులు

## గ్రామ పంచాయతీల బిల్లులను
# మంజూరు చేయించండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురుచూసే దుర్భర పరిస్థితి సర్పంచులకు నెలకొందని మండల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ, నర్సిపల్లె, ఆర్.జంబులదిన్నె, హరివరం, పడిగెపాడు గ్రామాల సర్పంచులు బిల్లుల మంజూరు జాప్యంపై గళమెత్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులు డిసెంబరులోనే మంజూరైనప్పటికి తమకు బిల్లులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ఉయ్యాలవాడ సర్పంచు ఓబులేసు, నర్సిపల్లె సర్పంచు ప్రసాద్ రెడ్డి, హరివరం సర్పంచు వెంకటయ్య, తదితరులు ఉన్నారు. అనంతరం సభలో ఆయా శాఖల అధికారులు వారి శాఖల అభివృద్ధి నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఉమామహేశ్వర్‌రావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో, హౌసింగ్ ఏఈలు వెంకటయ్య, ఫణీత్‌కృష్ణ, హుస్సేన్‌బాషా, నరసింహరావు, కోఆప్షన్ మెంబర్ అమీర్ అహమ్మద్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓతో మాట్లాడుతున్న సర్పంచులు

# శ్రీచైతన్య విద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు సమీపంలోని దిన్నెదేవరపాడు వద్దనున్న శ్రీ చైతన్య పాఠశాల మైదానంలో ఆదివారం ఆ విద్యాసంస్థల చైర్మన్ స్వర్గీయ బిఎస్ రావు జ్ఞాపకార్థం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను కోడుమూరు సిఐ తబ్రేజ్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్థన్ రెడ్డి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. మల్లికార్జున రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్బంగా సిఐ తబ్రేజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం 3శాతం రిజర్వేషన్లు కల్పించిందని, దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజిఎం సురేష్ కుమార్, నలుగురు ఆర్ఐలు, 10మంది ప్రిన్సిపల్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ తబ్రేజ్

# రోడ్డు ప్రయాణాల్లో నిర్లక్ష్యం తగదు



ప్రతిజ్ఞ చేస్తున్న శ్రీహర్ష, పోలీసు అధికారులు తదితరులు

**కర్నూలుక్రైం,మేజర్‌న్యూస్ :** రహదారులపై ప్రయాణం చేసే సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని, రోడ్డు భద్రత నియమాలను తప్పని సరిగా పాటించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం శ్రీ హర్ష కోరారు. ఆదివారం కేపియస్ ఆద్వర్యంలో గుత్తి పెట్రోల్ బంక్ కూడలిలో ఉమ్మడి జిల్లాలో రోడ్డు ప్రమదాలు తగ్గాలని సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా ద్విచక్ర వాహనదారులు, ఆటో, లారీ, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రముఖుల చిత్రలతో పోస్టర్లను ఆవిష్కరించి, ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణాలు పంపిణీ చేశారు. ఇటీవల శిరివెళ్ల సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో సుమారు 40మందిని రక్షించిన మేరాజ్, సమీర్‌లతో పాటు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న టౌన్ మోడల్ స్కూల్ రిటైర్డ్ ప్రిన్సిపల్ కే చెన్నయ్య, సోషల్ మీడియా ప్రభావకుడు రషీద్‌లను సత్కరించారు. అనంతరం వాహన ప్రయాణాల్లో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం ఒక అలవాటుగా మారినప్పుడే ప్రమాదరహిత సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, 4వ పట్టణ సిఐ విక్రమ సింహా, కర్నూలు మేధావుల ఫోరం కన్వీనర్ మన్సూర్ రహిమాన్, సూర్య నారాయణ, టెంపుల్ చైర్మన్ రామకృష్ణ, హరినాథ్ గౌడ్, డా. మధు, చాంద్ బాషా, నాగరాజు, భార్గవ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో పుణ్యం సంపాదించండి

**– రంజాన్ ధార్మిక సమాజసేవపై నంద్యాలలో భారీ బహిరంగ సభ**



రంజాన్ ధార్మిక సమాజసేవపై మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం అన్ని మాసాలలోకెల్లా అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో ఉపవాసాలు, ప్రార్థనలు, సమాజసేవతో పుణ్యాలు మూటకట్టుకోవాలని మత పెద్దలు, ఉలేమాలు పిలుపునిచ్చారు. జమాతుల్ ఉలేమా వయిమ్మ పౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో రంజాన్ ధార్మిక, సమాజక సేవపై భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో హైదరాబాద్‌కు చెందిన హజరత్ మౌలానా గయాస్ అహ్మద్ బెంగళూరుకు చెందిన మౌలానా హుమాయూన్ ఖాన్ సాహెబ్ రంజాన్ పవిత్రత, ఉపవాసాల లాభాలు, ప్రవక్త నడవడికపై విపులంగా వివరించారు. ప్రవక్త జీవనశైలి మానవాళికి ఆదర్శమని, రంజాన్ మాసంలో దువా, ఉపవాసాలు, సేవా కార్యక్రమాలు నిబద్ధతతో ఆచరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు హజరత్ అబ్దుల్ హాదీ సయిాద్, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ మనియార్ ఖలీల్, ఇంతియాజ్ అహ్మద్, అబులైస్, అబ్దుల్ సమద్, ఉలేమాలు, పెద్ద సంఖ్యలో ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

# నీలకంఠకు బెస్ట్ టీచర్ అవార్డు



అవార్డు అందుకున్న టీచర్‌ను సన్మానిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్:** నారాయణ ప్రైమ్ స్కూల్‌లో ఉన్న నీలకంఠ ఉపాధ్యాయునికి బెస్ట్ టీచర్ అవార్డు లభించడం చాలా సంతోషమని నారాయణ ప్రైమ్ స్కూలు కరస్పాండెంట్ నరేష్ ఆచారి పేర్కొన్నారు. ఆదివారం యుపిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సభలో ఆలూరు నియోజకవర్గం నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా నీలకంఠకు టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా విద్యాధికారులు, యుపిఎస్‌ఎఫ్ రాష్ట్ర బృందం చేతులమీదుగా అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# మద్దులేటి స్వామికి అభిషేకాలు



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తెలుగుపేటలో వెలసిన శ్రీమద్దులేటి లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో స్వామి జన్మ స్వాతి నక్షత్రం పురస్కరించుకుని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె




మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను హరిస్తోందని సిపిఐ, సిపిఎం నేతలు విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం రమేష్‌కుమార్ మాట్లాడుతూ 44వ కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌గా మార్చడం దుర్మార్గమని, పని గంటలను 12 గంటలకు పెంచడం కార్మిక వ్యతిరేక చర్య అని మండిపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శివఎస్ బాబా ఫకృద్దీన్, సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎ నాగరాజు, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివభక్తుల సేవలో టీడీపీ నాయకుడు



శివ భక్తుల అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేస్తున్న తాటికొండ బుగ్గ రాముడు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం ఆత్మకూరు రోడ్డు సమీపంలో శ్రీ సర్వేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివభక్తుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి, నంద్యాల టౌన్ 38వ వార్డు వైయస్ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి ఆయన తన వంతు సహకారంగా కమిటీ సభ్యులకు రూ.5000 విరాళం అందజేశారు. శివభక్తుల సేవలో భాగంగా ఆయన చేసిన సహకారాన్ని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వడ్డే నాగేంద్ర, హిమామ్ ఉశేన్, వెంకట్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేస్తాం



మాట్లాడుతున్న ఈడిగ గోవిందగౌడ్

**హొళగుంద,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండలాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈడిగ గోవిందగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరధిలోని ముద్దటమాగి గ్రామంలో ఆనంద్‌కు చెందిన నూతన గృహప్రవేశానికి హజరై ఆయన రాజేంద్రగౌడ్ కుటుంబ సభ్యులకు సుభాభివందనాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ, శంకరప్ప, దిడ్డి నాగప్ప, మల్లయ్య, అశోక్, మోయిన్, తిక్కస్వామి, మల్లికార్జున, జనసేన నాయకుడు వెంకటేశ్, రంగన్న, క్రిష్ణ, వీరేశ్ పాల్గొన్నారు.

# కోలుకోలేక మహిళ మృతి



రాములమ్మ

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెరుకుల పాడు గ్రామం లో కురువ రాములమ్మ (48)మతి స్థిమితం సరిగా లేక శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోళ్లు కోలేక ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. చెరుకులపాడు గ్రామంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలు రాములమ్మకు భర్త రంగన్న, కుమారుడు, కోడలుతో కలిసి ఇంట్లోనే కిరాణషాపు నడుపుకుంటూ జీవనం కొనసాగించేవారు.

# ఫిబ్రవరి 20 తాడేపల్లిలో మహాధర్నా



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు అధ్యక్షతన రజకుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సి గురుశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు, సీఐటీయు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, నంద్యాల నగర కార్యదర్శి లక్ష్మన్ పాల్గొన్నారు. రజక సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలని, జీవో నెం 27 ప్రకారం దోబీ పోస్టుల భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్‌లో రజకుల సంక్షేమానికి రూ. 1000 కోట్లు కేటాయించి చెరువులు గుంటలపై రజకులకే పూర్తి హక్కులు కల్పించాలని తీర్మానించారు. ఈ నెల 20న గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి, అలాగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 54మంది లబ్ధిదారులకు రూ.29లక్షలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా రూ.29లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల టౌన్, నంద్యాల మండలం, గోస్పాడు మండల ప్రజలకు సీఎం నిధి చెక్కులను అందించారు. ఈకార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసీశ్వర్‌రెడ్డి, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్లు ఖండే శ్యాంసుందర్‌లాల్, జైనాబి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

సోమవారం | 09 ఫిబ్రవరి 2026

## రాయలసీమ ప్రాజెక్టులకు....

# రూ. 8 వేల కోట్లు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి కీలకమైన ఎస్ఆర్‌బీసీ, తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా వంటి సాగునీటి ప్రాజెక్టులు నాలుగు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ పూర్తికాకపోవడం దురదృష్టకరమని రాయలసీమ సాగునీటి సాధనసమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమిలో 42శాతం సీమలో ఉన్నప్పటికి సాగునీటి నిధుల కేటాయింపుల్లో తీవ్ర అసమతుల్యత కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సమితి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొజ్జా మాట్లాడారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం సీమలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఆధునీకరణకు సుమారు రూ.60వేల కోట్లు నిధులు అవసరమని చెప్పారు. అయితే గత పది సంవత్సరాల్లో సాగునీటి ప్రాజెక్టులకు సగటున ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టింది కేవలం రూ.1,508కోట్లు మాత్రమే అన్నారు. తక్కువ నిధులు కేటాయిస్తే 40ఏళ్ళయినా ప్రాజెక్టులు పూర్తికావన్నారు. 2026-27 బడ్జెట్‌లో సీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.8వేల కోట్లు కేటాయించి ఒకే సంవత్సరంలో 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చూడాలన్నారు. ప్రత్యేకంగా రూ.1,250కోట్లు పంట కాలువల నిర్మాణానికి కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ నిర్మాణాలకు, పీఎబిఆర్, హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయడానికి గోరుకల్లు, అలగనూరు, అన్నమయ్య ప్రాజెక్టుల మరమ్మతులకు, ఎస్సార్‌బీసీ కాలువలో 22వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని తరలించి గోరుకల్లు రిజర్వాయర్‌కు తీసుకోవడానికి ఉన్న అడ్డంకులు తొలగించడానికి కలిపి సుమారు రూ.6,750కోట్లు కేటాయించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల సంక్షేమం కోసం కలిసి పనిచేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు రెండు రాష్ట్రాలకు ప్రయోజనకరమైన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కెం రామసుబ్బారెడ్డి, న్యాయవాది అసదుల్లా, భాస్కర్‌రెడ్డి, జానోజాగో మహబూబ్‌బాషా, క్రిష్ణమోహన్‌రెడ్డి, రాఘవేంద్ర, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఎలమంచిలి బాలాజీని గెలిపిద్దాం

◆ ఆత్మీయ సమ్మేళనంలో న్యాయవాదులు పిలుపు



అభ్యర్థి ఎలమంచిలి బాలాజీతో మహిళా న్యాయవాదులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న న్యాయవాద సంఘు ఎన్నికల్లో ఎలమంచిలి బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆత్మీయ సమ్మేళనంలో న్యాయవాదులు పిలుపునిచ్చారు. న్యాయవాద సంఘు ఎన్నికల్లో భాగంగా ఆదివారం నగరంలో న్యాయవాదుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా న్యాయవాదులు, మహిలా న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ నేపథ్యంలో న్యాయవాదులందరు ముక్తకంఠంతో ఎలమంచిలి బాలాజీ గెలుపుకు కృషి చేస్తామని ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు. ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ 15 మీర 1 అని బ్యాలెట్ పేపర్ మీద రాసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని హైకోర్టు న్యాయవాది, అభ్యర్థి ఎలమంచిలి బాలాజీ కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సి లోకేశ్వరయ్య, వి నాగలక్ష్మి దేవి, 4వ అదనపు కోర్టు పిపి లక్ష్మి, విజయలక్ష్మి, గీతా మాధురి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు హరినాథ్ చౌదరి, శ్రీవత్స, ఫోక్సో పిపి సివి శ్రీనివాసులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రజతోత్సవ వేడుకలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ది గెలివి వెంకటేశ్వర విద్యాలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని లక్ష్యసాధన దిశగా సాగాలని సూచించారు. గత25 ఏళ్లుగా గెలివి వెంకటేశ్వర విద్యాలయం నంద్యాల పట్టణంలో నాణ్యమైన విద్యను అందిస్తూ అనే మంది ఉత్తమ పౌరులను తీరిదిద్దిందన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై...

# దుష్ప్రచారం మానుకోండి

◆ సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన విష ప్రచారం తగదు

◆ కూటమి కుటిల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

◆ ఆళ్లగడ్డలో జరిగే అక్రమాలపై అమిత్ షా నుంచి ఆదేశాలొస్తే గాని ఇక్కడి పోలీసుల్లో చలనం లేదు?

◆ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డూపై కూటమి నాయకులు ఇప్పటికైనా దుష్ప్రచారం మానుకోవాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని సూచించారు. కూటమి ప్రభుత్వ కుటిల రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ఫలితం చవిచూస్తారని హెచ్చరించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి సర్కార్ తీరుపై మండిపడ్డారు. తిరుమల లడ్డూలో ఎలాంటి కల్తీ జరగలేదని న్యాయస్థానాలు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు బృందం ఇంకా విష ప్రచారం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2024 సెప్టెంబర్ లో తిరుమల లడ్డూలో జంతు అవశేషాలు, పందికొవ్వు కలిశాయని ఆరోపించారని, వాస్తవాల కోసం ఆయన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతోషించాల్సింది పోయి తిరిగి విష ప్రచారాలు మొదలుపెట్టడం ఏ మాత్రం సమంజసం కాదని హెచ్చరించారుర. తిరుమల లడ్డూపై హిందువులకు ఎంతో విశ్వాసము ఉందని, అధికారం కోసం మతవిద్వేషాలకు తెరదీసే ప్రయత్నాలు తెలుగుదేశం నాయకులు మొదలు పెట్టారని విమర్శంచారు. దేవుని పవిత్రతను దెబ్బతీసే విధంగా కూటమి నాయకులు మాట్లాడుతున్నారని, దేవుడే వీళ్లకు బుద్ధి చెబుతారన్నారు. కళ్ల ముందర జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలను అరికట్టలేక ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని విషప్రచారం చేస్తున్నాడని గంగుల ఆరోపించారు. జడ్జిమెంట్ సారాంశాన్ని పూర్తిగా చెప్పకుండా అందులో ఉన్న ఒక వెంట తిరిగే తెదేపా నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులకు డబ్బులు తీసుకుంటున్నారని అందరికీ తెలుసని, ముఖ్యమంత్రి చంద్రబాబు అరికట్టలేక చేతులెత్తేసారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్‌కు చంద్రబాబు తెరలేపారని, కూటమి నాయకులు తందానా అంటున్నారని విమర్శించారు. తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీసే విధంగా కుటిల ప్రయత్నాలు కూటమి నాయకులకు తగదని, ఇలాగే కొనసాగిస్తే దేవుని ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా నాని హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాదం చెన్నయ్య, యాదవాడ నరసింహారెడ్డి, కూలూరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు



జిల్లా కలెక్టర్ డా. సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలో కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఓ ప్రకటనలో తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో మంత్రులు, శాఖాధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కావున జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో పిజిఆర్ఎస్ కార్యక్రమాలు రద్దు అయ్యాయని, ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు కార్యక్రమాలకు రావొద్దని కోరారు.



జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సిఎం చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో విజయవాడలో మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్ఓడిలు, సెక్రటరీల కాన్ఫరెన్స్ కారణంగా నేడు జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున సుదూర ప్రాంతాల నుండి ప్రజలు రావొద్దని ఆయన సూచించారు.

# విద్యార్థుల జీవితంలో టెన్త్ కీలకం

◆ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ప్రసూన




మాట్లాడుతున్న సంక్షేమాధికారి ప్రసూన

**కర్నూలు జడ్పి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమని, ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ప్రసూన తెలిపారు. ఆదివారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో బిసి వెల్ఫేర్ కర్నూలు డివిజన్ అసిస్టెంట్ ఆఫీసర్ ఆంజనేయులు అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కర్నూలు డివిజన్‌కు సంబంధించి బిసి వసతి గృహంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సైకాలజిస్ట్ సతీష్, మాథమేటిక్ట్ ఈశ్వరయ్య, ఇంగ్లీష్ రాజశేఖర్, హింది మహబూబ్, సైన్స్ అలీ ఖాన్ విద్యార్థులకు తమ చక్కటి ప్రసంగాలతో ప్రోత్సాహం అందించారు. ఇష్టంగా చదివి మంచి మార్కులతో టెన్త్ పాస్ కావాలని ఈ సందర్భంగా సూచించారు. ఉన్నత విద్యకు టెన్త్ పునాది లాంటిదని, శ్రద్ధగా చదువాలని సూచించారు. తల్లిదండ్రులకు, స్కూల్‌కు మంచిపేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వసతి గృహాల అధ్యక్షుడు పాలేగార్ సత్యనారాయణ రాజు, ఇతర సంక్షేమాధికారులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.